షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 21 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## సర్వే ఆధారంగానే
# రేషన్ కార్డులు

రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు.

ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు

అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు.

ప్రభుత్వ పథకాలు తమకు అందవన్న భయంతోనే ప్రజలు తమ ఆస్తుల విషయాన్ని బయటపెట్టలేదని కూడా వార్తలు వచ్చాయి.

రేషన్ కార్డుల జారీకి కులగణన సర్వే ప్రాతిపదిక కాకూడదు

ఆదాయ పరిమితితో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడానికి అనేక మార్గాలున్నాయి.

హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు. అయితే కులగణనలో ఖచ్చితత్వం ఎంత? అన్న దానిపైనే ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు. అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు. కొందరు పొలాలు, ఆస్తులను దాచి ఉంచారన్న కామెంట్స్ కూడా వినిపించాయి. ప్రభుత్వ పథకాలు తమకు అందవన్న భయంతోనే ప్రజలు తమ ఆస్తుల విషయాన్ని బయటపెట్టలేదని కూడా వార్తలు వచ్చాయి. అదే సమయంలో సిబ్బంది కూడా తూతూమంత్రంగా చేసిన ఈ సర్వే ప్రాతిపదికన రేషన్ కార్డులు మంజూరు చేస్తే ఎలా? అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది. కులగణన లో అనేక ప్రశ్నలు వేశారు. యాభైకి పైగా ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడంలో సర్వే సిబ్బంది యాంత్రికంగానే వ్యవహరించారు. కనీసం వారి ఆదాయం గురించి కూడా ఆరా తీయలేదు. దీనివల్ల అనర్హులు ఎక్కువ మంది తెలుపు రంగు రేషన్ కార్డులు పొందే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. రేషన్ కార్డుల జారీకి కులగణన సర్వే ప్రాతిపదిక కాకూడదు. దానికి నిబంధనలు వేరుగా ఉంటాయి. ఆదాయ పరిమితితో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడానికి అనేక మార్గాలున్నాయి. ఇప్పుడు తెలంగాణ జరిగిన కులగణన వల్ల ఖచ్చితమైన సమాచారం వచ్చిందన్న నమ్మకం ఎవరికీ లేదు. మరి దాని ప్రాతిపదికన ఎలా రేషన్ కార్డులు మంజూరు చేస్తారన్న ప్రశ్నకు పాలకుల వద్ద సమాధానం లేదు.పాత రేషన్ కార్డులను కూడా తొలగించే ప్రసక్తి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈనెల 26 నుంచి తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగనుంది. రేషన్‌కార్డుల ఫైనల్ లిస్ట్ ను దాదాపు అధికారులు సిద్ధం చేశారు. కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. కొత్తగా ఆరున్నర లక్షల రేషన్‌కార్డులు ప్రభుత్వం జారీ చేసే అవకాశముందని కూడా చెబుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులను కూడా గ్రామసభలో నిర్ధారించి రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకుందని చెబుతున్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కూడా ప్రకటన చేసింది. - మిగతా3లో



## రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ

- రెండు వారాల పాటు అన్ని జిల్లాల్లో పర్యటన
- రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా
- క్షేత్రస్థాయిలో సన్న, చిన్న, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటాం
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 9 మంది సభ్యులు గల ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భర - మిగతా3లో

## ప్రపంచ దేశాలు రాష్ట్రం వైపు తలెత్తి చూసే
# సమయం ఆసన్నమైంది



- సింగపూర్ మీట్ అండ్ గ్రీట్‌లో సీఎం రేవంత్
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణలో పలు రంగాలలో చేస్తున్న అభివృద్ధిని వివరించిన సీఎం
- విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ, తెలుగు ప్రజల సహాయ సహకారాలు ఉండాలి

హైదరాబాద్

తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం సింగపూర్‌లోని వన్ వరల్డ్ ఇంటర్నే షనల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేశారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ రోహిణ్ కుమార్ రెడ్డి, - మిగతా3లో



## సుప్రీంకోర్టులో రాహుల్‌కు బిగ్ రిలీఫ్

- అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలపై పరువునష్టం కేసు
- పరువునష్టం కేసు వేసిన బీజేపీ కార్యకర్త
- బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయగలరన్న రాహుల్ తరపు న్యాయవాది

# జ్యూరిచ్‌లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

రాష్ట్ర అభివృద్ధిపై చర్చ

ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనున్న ఇద్దరు ముఖ్యమంత్రులు

దావోస్

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో కలుసుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ కాసేపు మాట్లాడుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇద్దరు ముఖ్యమంత్రులు కాసేపు చర్చించుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అక్కడి ప్రవాస తెలుగు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 23 వరకు రేవంత్ రెడ్డి దావోస్?లో పర్యటించనున్నారు. దేశ, విదేశాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలతో తెలంగాణ రైజింగ్ బృందం చర్చించనుంది. మరోవైపు జ్యూరిచ్ పర్యటనలో - మిగతా3లో



## ఇండియాలో ఇన్ని దీవులు ఉన్నాయా?

ఈ ఐలాండ్స్? చూశారా?

దీవులు అనగానే మనకు గుర్తొచ్చేది విదేశాలే...

ఆకట్టుకునే బీచ్ లతో, అందమైన ప్రకృతితో పర్యాటకంగా అవి ఫేమస్

మన దేశంలోనూ వేల కొద్దీ దీవులు ఉన్నాయి తెలుసా?

# ఇండియాలో ఇన్ని దీవులు ఉన్నాయా?

మనకు దీవులు అనగానే విదేశాలు, విదేశాల్లోని ఐలాండ్స్ గుర్తొస్తుంటాయి. చాలా మంది మాల్దీవులు, మరో దేశం అంటూ దీవుల్లో పర్యటించేందుకు వెళుతూ ఉంటారు. మరి మన దేశంలోనూ పెద్ద సంఖ్యలో దీవులు ఉన్నాయి తెలుసా? ఈ మధ్య ఫేమస్ అయిన లక్ష దీవుల గురించి చాలా మందికి తెలిసి ఉంటుంది. కానీ తెలియని దీవులు మరెన్నో ఉన్నాయి.

మూడు సముద్ర ప్రాంతాల్లో కలిపి...

మన దేశం చుట్టూ ఆవరించి ఉన్న బంగాళాఖాతం, హిందూ మహా సముద్రం, అరేబియా సముద్ర ప్రాంతాల్లో కలిపి... మన దేశానికి మొత్తం 1,382 దీవులు ఉన్నాయి. ఇవన్నీ ఓ మోస్తరు పరిమాణంలో ఉన్నవే. బాగా చిన్నగా ఉండే దీవులు మరెన్నో ఉన్నాయి. ముఖ్యంగా అరేబియా సముద్రంలోని లక్ష దీవులు, బంగాళాఖాతంలోని అండమాన్%-%నికోబార్ దీవులు పేరెన్నికగన్నాయి.

అటు ప్రకృతి... ఇటు సౌకర్యం

అండమాన్ నికోబార్ దీవులు విభిన్న పర్యావరణ వ్యవస్థలకు, ప్రకృతి సౌందర్యానికి నిలయం. ఈ గ్రూప్ లో 572 దీవులు ఉన్నాయి. అందులో 38 దీవుల్లో మాత్రమే మనుషుల సంచారం ఉంది. మరికొన్నింటిలో పురాతన ఆదిమ జాతి వాళ్లు నివసిస్తున్నారు. మిగతావన్నీ మానవ సంచారం ఏ మాత్రం లేనివే. అండమాన్, నికోబార్ దీవుల్లో కొన్నింటిలో మాత్రమే సరిపడా సదుపాయాలు ఉన్నాయి.

మరోవైపు లక్షదీవులు పగడపు దిబ్బలు, అద్భుతమైన బీచ్ లు, సముద్ర వింతలకు నెలవు. వీటిలో పర్యాటకులకు అవసరమైన సదుపాయాలు ఎన్నో ఉన్నాయి. ఇది మొత్తంగా 36 దీవుల సముదాయం.



**సముద్ర తీరం వెంట దీవులతో...**

భారత దేశానికి ఉన్న సముద్ర తీరం పొడవునా భూభాగానికి సమీపంలో పెద్ద సంఖ్యలో దీవులు ఉన్నాయి. అందులో చాలా వరకు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చెందాయి. పశ్చిమాన గుజరాత్ నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వరకు రాష్ట్రాల తీరం వెంట పదుల కొద్దీ దీవులు ఉన్నాయి. ఇవి కాకుండా నదుల మధ్య, భారీ నీటి వనరుల మధ్య ఉన్న దీవులు అదనం.

# ఆప్‌కు కాంగ్రెస్ టెన్షన్





**న్యూఢిల్లీ :** ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను త్రిముఖ పోటీగా మార్చడానికి కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలను చేసింది. ఒక వైపు పార్టీ ఎన్నికల యుద్ధంలో అన్ని పెద్ద లీడర్లను నిలబెట్టింది. పార్టీ పెద్దలు కూడా ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. గత కొన్నాళ్లుగా కోల్పోయిన ఓటు బ్యాంకును తిరిగి పొందడానికి కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. 2013 కి ముందు కాంగ్రెస్ కు ఉన్న ఓటు బ్యాంకును ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకుంది కాంగ్రెస్ ఇప్పుడు స్ట్రాంగ్ గా రీఎంట్రీ ఇస్తే.. అది అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీకి హాని కలిగించవచ్చు. ఈ వాదనలతో పాటు రాజకీయ వర్గాల్లో రెండు ప్రశ్నలు ఉన్నాయి. మొదటిది, కాంగ్రెస్ తన కోల్పోయిన మద్దతును తిరిగి పొందగలదా.. రెండవది, ఆప్(ను ఇబ్బందుల్లో పడేయాలంటే కాంగ్రెస్ ఎన్ని ఓట్లను దక్కించుకోవాల్సి ఉంటుందిఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది. ఆప్‌లోని ముగ్గురు అగ్ర నాయకులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ కూడా ఒక వ్యూహాన్ని రూపొందించింది. ఇది కాకుండా, పార్టీకి చెందిన ముగ్గురు పెద్ద నాయకులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలోకి దూకనున్నారు. న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ స్వయంగా ప్రచారం చేస్తారు. రాహుల్ గాంధీ కూడా 3 రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. దీని ద్వారా కాంగ్రెస్ దాదాపు 20 సీట్లను గెలుచుకోవాలని చూస్తోంది.ఢిల్లీలో కాంగ్రెస్ కు ఎన్ని ఓట్లు వస్తాయి. అది ఆప్ పనితీరుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందా అనేది పెద్ద ప్రశ్న. దీన్ని 3 పాయింట్లలో అర్థం చేసుకుందాం?

1. ఢిల్లీలో బిజెపికి వచ్చిన ఓట్లు

ఈ డీలిమిటేషన్‌తోనే 2008 ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 57 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో భారతీయ జనతా పార్టీకి 22.4 లక్షల ఓట్లు వచ్చాయి. శాతం పరంగా చూస్తే, ఈ ఎన్నికల్లో బిజెపికి 36.34 శాతం ఓట్లు వచ్చాయి. 2013లో ఢిల్లీలో దాదాపు 78 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో బిజెపికి 33.3 శాతం ఓట్లు వచ్చాయి. సంఖ్యాపరంగా చూస్తే, బిజెపికి దాదాపు 26 లక్షల ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ 31 స్థానాలు గెలుచుకుంది. ఇది 2008లో 23 కంటే 8 ఎక్కువ. 2015లో బిజెపి(ఃఏఖ) సీట్లు 31 నుండి 3కి తగ్గాయి.. కానీ బిజెపి ఓట్లలో పెద్దగా తగ్గుదల లేదు. 2015లో దాదాపు 85 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో బిజెపికి 32 శాతం అంటే 29 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో బిజెపి సీట్లు 3 నుండి 8కి పెరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 90 లక్షల ఓట్లు పోలయ్యాయి. బిజెపి కూటమికి 37 వేల ఓట్లు వచ్చాయి. గత 4 ఎన్నికల ట్రాక్ రికార్డ్‌ను పరిశీలిస్తే, బిజెపి ఓట్ల సంఖ్యలో పెద్దగా మార్పు రాలేదు. పైగా బీజేపీ ఓట్ల సంఖ్య పెరిగింది.

2. ఆప్, కాంగ్రెస్ పొందిన ఓట్లు

2013లో ఆమ్ ఆద్మీ పార్టీ 28 సీట్లు గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో ఆప్ దాదాపు 23 లక్షల ఓట్లను సాధించింది. 8 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ కు 19 లక్షల ఓట్లు వచ్చాయి. 2008లో కాంగ్రెస్ కు 24 లక్షల ఓట్లు వచ్చాయి. 2015 ఎన్నికల్లో ఆప్ సీట్లు 28 నుంచి 67కి పెరిగాయి. కాంగ్రెస్ సీట్లు 8 నుండి సున్నాకి తగ్గాయి. ఈ ఎన్నికల్లో ఆప్ కు 48.7 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 8.5 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో ఆప్ సీట్లు 67 నుండి 62కి తగ్గాయి. అయితే, కాంగ్రెస్ సున్నా సీట్లు వచ్చినా ఎటువంటి తేడా రాలేదు. 2020లో కాంగ్రెస్‌కు 2 లక్షల ఓట్లు రాగా, ఆప్‌కు 49 లక్షల ఓట్లు వచ్చాయి. గత 3 ఎన్నికల డేటాను మనం పరిశీలిస్తే, కాంగ్రెస్ ఓట్లు సులభంగా ఆప్ వైపు మళ్లాయి.

3. అందరి దృష్టి ఈసారి ఎన్నికల మీదే

ఎన్నికల సంఘం ప్రకారం.. ఈసారి ఢిల్లీలో మొత్తం 1.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారు ఫిబ్రవరి 5న ఎమ్మెల్యేలను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీలో దాదాపు కోటి ఓట్లు పోలవుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఓట్ల శాతం దాదాపు 70 ఉండవచ్చు. కాంగ్రెస్ 10 లక్షలకు పైగా ఓట్లను పొందడంలో విజయవంతమైతే, ఎన్నికల్లో ఆప్ కష్టాలు పెరుగుతాయి. 2020లో ఆప్, బిజెపి ఓట్ల మధ్య అంతరం 12 లక్షలు. 2025 ఎన్నికల యుద్ధంలో ఈ అంతరాన్ని తగ్గించడానికి బిజెపి కూడా బలమైన ఫ్రంట్‌ను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ 2013లో లాగా 19 లక్షల ఓట్లు పొందగలిగితేనే, అది ఆప్ రాజకీయ ఆరోగ్యంపై ఏదైనా ప్రభావం చూపుతుంది, లేకుంటే కాంగ్రెస్ ఢిల్లీలో ఓటు కొట్టే పార్టీగా మిగిలిపోతుంది. శాతం పరంగా చూస్తే, ఇది దాదాపు 10-12 శాతం ఉంటుంది. ప్రస్తుతం ఢిల్లీలో కాంగ్రెస్ కు 4 శాతం ఓట్లు ఉన్నాయి.

# కార్యదర్శి కోసం ముగ్గురు కామేడ్స్ పోటీ



**నల్గొండ :** రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోసం..సీపీఎం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. వరుసగా మూడు టర్మ్‌లుగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు తమ్మినేని వీరభద్రం. పార్టీ నిబంధనల ప్రకారం ఆయనకు మరోసారి కార్యదర్శి అయ్యే అవకాశం లేదు. దీంతో పార్టీలో చాలామంది నేతలు రాష్ట్ర కార్యదర్శి సీటుపై కన్నేశారు. దీంతో ఈసారి సీపీఎం పార్టీ రథసారథి ఎవరనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఎప్పుడూ లేని విధంగా జిల్లా కార్యదర్శుల ఎన్నిక కూడా రసవత్తరంగా సాగింది. దీంతో సీపీఎం స్టేట్ సెక్రటరీ రేసు మరింత ఉత్కంఠ రేపుతోంది.త్వరలో సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో జరగనున్నాయి. రాష్ట్ర మహాసభల చివరిరోజు రాష్ట్ర కొత్త సారథిని ఎన్నుకుంటారు. ప్రతి మూడేళ్లకోసారి సీపీఎం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తారు. ఆ సభల ద్వారానే రాష్ట్ర కార్యదర్శిని పార్టీ ప్రతినిధులు ఎన్నుకుంటారు. ఒక వ్యక్తి పార్టీ కార్యదర్శి పదవికి మూడు టర్మ్‌ల కంటే ఎక్కువ కాలం ఉండకూడదనే రూల్ సీపీఎం పార్టీ ఉంది.గ్రామ కార్యదర్శి నుంచి జాతీయ కార్యదర్శి వరకు మూడుసార్లు మాత్రమే కార్యదర్శి పదవిలో ఉండాలి. ప్రస్తుతం తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం ఉన్నారు. పార్టీ నియమం ప్రకారం తమ్మినేని టర్మ్ ముగియడంతో రాష్ట్ర కార్యదర్శి ఎవరు అవుతారనే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అనారోగ్యానికి గురి అయ్యారు. అప్పటి నుంచి ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.వీరయ్య పార్టీ కార్యాలయ బాధ్యతలు చూస్తున్నారు. కొత్త కార్యదర్శి రేసులో పార్టీ సీనియర్ నేతలు ఎస్.వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన పోతినేని సుదర్శన్ పోటీ పడుతున్నారు. ఈసారి రాష్ట్ర కార్యదర్శి పదవి పై ఖమ్మం, నల్గొండ జిల్లా నాయకులు ఆశలు పెట్టుకున్నారు.ముఖ్యంగా నల్గొండ జిల్లా నేతలు ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారట. పార్టీ నిర్మాణంలో తమ జిల్లా పాత్ర ఉందని పార్టీ పదవుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఈసారి చాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట. అయితే ఈ సారి జిల్లా కార్యదర్శుల ఎన్నిక రసవత్తరంగా సాగింది చాలా జిల్లాల్లో జిల్లా కార్యదర్శి ఎన్నిక కోసం ఓటింగ్ వరకు వెళ్లింది. మరి రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక కూడా ఏకగ్రీవ అవుతుందా.? లేక ఇద్దరు ముగ్గురు నేతలు పోటీ ఉంటే ఓటింగ్ జరుగుతందా అనేది ఆసక్తికరంగా మారింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పదవి ఎవరికి దక్కబోతుందనేది చూడాలి మరి.

## మహాకుంభ్‌లో మళ్లీ మంటలు



**ప్రయాగ్‌రాజ్:** మహాకుంభ్ మేళాలో మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ 16లోని కిన్నర్ అఖారా క్యాంపులో సోమవారంనాడు మంటలు చెలరేగాయి. అయితే వెంటనే ఆ మంటలను ఆర్పివేయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీనికి ముందు రోజే ఆదివారంనాడు మహాకుంభ్‌మేళాలోని సెక్టార్ 19లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పలు సిలెండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి 18 టెంట్లు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం చోటుచేసుకోలేదు. కాగా, సోమవారం మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కిన్నర్ అఖారా క్యాంప్ నుంచి పొగలు రావడంతో అన్న క్షేత్ర ఫైర్ స్టేషన్ వద్దనున్న సిబ్బంది వెంటనే గమనించి కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక శకటాలలతో పాటు పెట్రోలింగ్ సిబ్బంది క్షణాల్లో అక్కడకు చేరుకున్నారు. అయితే అప్పటికే అక్కడున్న కొందరు నీళ్లు, ఇసుక చల్లి మంటలను ఆర్పేశారు. శ్రీ హరి దివ్య సాధనా పీఠ్ క్యాంపు వద్ద ఒక చిన్న టెంట్ మంటల్లో చిక్కుకుందని, అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

## కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు.. సంజయ్‌కు జైలు శిక్షపై మమతా బెనర్జీ స్పందన

**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సీబీఐ కోర్టు జీవిత ఖైదు విధించింది. సీఎం మమతా బెనర్జీ దీనిపై స్పందించారు. సంజయ్ రాయ్‌కు కోర్టు విధించిన శిక్ష పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో ఆమె మాట్లాడారు. 'నేను సంతృప్తి చెందలేదు. మనమంతా మరణశిక్షను డిమాండ్ చేశాం. కానీ కోర్టు మరణించే వరకు జీవిత ఖైదు విధించింది' అని అన్నారు. కాగా, గత ఏడాది ఆగస్ట్ 9న ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా తీసుకున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. ఒకవేళ కోల్‌కతా పోలీసులు ఈ కేసు దర్యాప్తును కొనసాగించి ఉంటే నిందితుడికి మరణశిక్ష నిర్ధారించేవారని అన్నారు. మరోవైపు సీబీఐ దర్యాప్తును మమతా బెనర్జీ ప్రశ్నించారు. 'వారు (సీబీఐ) దర్యాప్తు ఎలా నిర్వహించారో మాకు తెలియదు. రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేసిన ఇలాంటి అనేక కేసుల్లో మరణశిక్ష విధించారు. ఈ శిక్ష పట్ల నేను సంతృప్తి చెందలేదు. మరణశిక్షను డిమాండ్ చేస్తున్నాం. మాకు న్యాయం కావాలి' అని అన్నారు.

## సుప్రీంకోర్టులో రాహుల్‌కు బిగ్ రిలీఫ్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ గతంలో దాఖలైన పరువునష్టం కేసులో ట్రయిల్ కోర్టు విచాచరణపై సుప్రీంకోర్టు సోమవారంనాడు స్టే విధించింది. రాహుల్ గాంధీ 2019లో జారా?ండ్‌లోని చైబాస నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ అమిత్‌షా "మర్డరర్"గా పేర్కొన్నారని ఆరోపిస్తూ బీజేపీ కార్యకర్త నవీన్ ఝా ఈ పరువునష్టం కేసు వేశారు. రాహుల్ వ్యాఖ్యలు అమిత్‌షా గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. తొలుత ట్రయిల్ కోర్టులో దీనిపై విచారణ జరుగగా, దానిని కొట్టివేయాలని జారా?ండ్ హైకోర్టును రాహుల్ కోరారు. అయితే ఆయన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చడంతో దానిని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును రాహుల్ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన సుప్రీం ధర్మాసనం ట్రయిల్ కోర్ట్ విచారణపై స్టే విధించింది. రాహుల్ అప్పీల్‌పై సమాధానం తెలియజేయాలని జారా?ండ్ ప్రభుత్వానికి, నవీన్ ఝాకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. రాహుల్ తరఫున సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయాలని, ప్రాక్సీ పార్టీ ద్వారా ఫిర్యాదు చేయలేమని గతంలో న్యాయస్థానాలు అనేక తీర్పులు ఇచ్చాయని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

## ట్రంప్ ప్రమాణంలో హౌడీ మోడీ ట్రూప్

**న్యూయార్క్ :** అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్..మంగళవారం రెండోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. అధ్యక్ష ప్రారంభోత్సవం కార్యక్రమంలో క్యాపిటల్ హిల్ వెస్ట్ ఫ్రంట్ నుంచి వైట్ హౌస్ వరకు ఇనాగరేషన్ పరేడ్ జరగనుంది. ఈసారి అమెరికాలో ప్రమాదకర స్థాయిలో వీస్తున్న శీతల ఉష్ణోగ్రతల కారణంగా వాషింగ్టన్ మెట్రోపై ఇండోర్ స్టేడియంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టెక్సాస్‌కు చెందిన ఇండో-అమెరికన్ సంతతికి చెందిన 30 మంది పురుషులు, మహిళలు కలిగిన 'శివం ధోల్ టాషా గ్రూప్' ప్రదర్శన ఇవ్వనుంది. టెక్సాస్‌కు చెందిన పెర్కషన్ గ్రూప్ ఇది. దీనిని కోట్లాది మంది వీక్షించనున్నారు. అమెరికాలో హై-ఎనర్జీ భారతీయ సాంప్రదాయ డ్రమ్ బృందం ఇంత గొప్ప వేదికపై ప్రదర్శించడం ఇదే మొదటిసారి. శివమ్ ధోల్ తాషా పాఠక్ సాంప్రదాయ మతపరమైన కార్యక్రమాలకు అతీతంగా ప్రదర్శనలు ఇస్తుంది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా పలు చోట్ల ఇది ఖ్యాతిని పొందింది. ధోల్ తాషా డైనమిక్ మ్యూజిక్‌ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను పరిచయం చేసింది. గతంలో ఆఫ్రికన్, జపనీస్ పెర్కషనిస్టులతో సహకారం, ఔ౦ ? ఔఊ౫ఒ గేమ్‌ల కోసం హాఫ్‌టైమ్ షోలు, హౌడీ మోడీ ఈవెంట్, ఎఅఅ ౨20 వరల్డ్ కప్ ప్రారంభ వేడుకలకు ప్రదర్శనలు ఇచ్చింది. భారత్ ? యుఎస్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అద్దంపట్టేలా 2019లో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీ మోడీ ఈవెంట్‌లో ఈ బృందం కూడా ప్రదర్శన ఇచ్చింది. మోడీ, ట్రంప్‌లు అరేనాలోకి ప్రవేశించినప్పుడు ఈ బృందం అద్భుతమైన స్వాగతం పలికింది. ఇప్పుడు మళ్లీ ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ఈ ట్రూప్‌కి ఆహ్వానం అందింది. శివమ్ ధోల్ తాషా గ్రూప్ సభ్యులు తెల్లటి కుర్తాలు, పసుపు రంగు నెహ్రూ జాకెట్లు, సాఫాలు (తలపాగాలు) ధరించి వివిధ డ్రమ్ములతో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ రోజు జరిగే పరేడ్‌లో.. జూ ఆర్మీ, మెరైన్స్, నేవీ, ఎయిర్‌ఫోర్స్, జూ కోస్ట్ గార్డ్ ప్లాటూన్‌ల వెనుక నడుస్తూ ఈ బృందం ప్రదర్శనలు ఇవ్వనుంది. ఇది ప్రధాన ప్రారంభోత్సవం తర్వాత ప్రారంభమవుతుంది.

## ప్రభుత్వ పథకాల లబ్ధికై గ్రామ,

# వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి- ప్రణవ్ బాబు

- ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుండి నాలుగు ప్రభుత్వ పథకాలు
- కొన్నేళ్ల తర్వాత రేషన్ కార్డుల అమలుకు శ్రీకారం
- రేపటి గ్రామ సభలు,పట్టణాల్లో వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి
- ప్రజా ప్రభుత్వంలో దళారి వ్యవస్థకు అవకాశం లేదు.
- పథకాల అమలు పేరిట డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- మరల దరఖాస్తుల స్వీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 20** ఈ నెల 26 న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని,ఆలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని,ప్రజా ప్రభుత్వంలో పథకాల అమలు పేరిట ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితెల ప్రణవ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

కొన్నేళ్లుగా జారి కాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది వరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు. నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం,రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయసహకారాలు అందించాలని కోరారు.



## గత బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల

# నిధులతో నిజాంపేట్ మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి :

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 20:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో సుమారు 8.69 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు, బీటీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. శంఖుస్థాపన కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి భవ్యస్ ఆనందం అపార్ట్మెంట్ నుంచి హిల్ కౌంటి (2.80 కోట్లు) వరకు సీసీ రోడ్డు, హిల్ కౌంటి నుంచి రాజీవ్ గాంధీ నగర్ (1.89 కోట్లు) వరకు సీసీ రోడ్డు, వార్డు నెంబర్ 15,16 %ు% 20 పరిధిలోని జయదీపిక ఎన్ క్లేవ్ నుంచి పూజిత ఎంక్లేవ్ (1.20 కోట్లు) వరకు చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, తెలుగు యూనివర్సిటీలో (1.20 కోట్లు) చేపట్టనున్న బీటీ రోడ్డు పనులు, ప్రగతి నగర్ ప్రధాన రహదారిలో (80 లక్షలతో) చేపట్టనున్న బీటీ రోడ్డు పనులు, ప్రగతి నగర్ కమాన్ నుంచి శ్రీకృష్ణ కాలనీ మీదుగా లోహిత అపార్ట్మెంట్ వరకు (80 లక్షలతో) చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు పై కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్ళామని, దీనిలో భాగంగా హైదరాబాద్ నగరంలోనే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మోడ్రన్ కార్పొరేషన్ గా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని అన్నారు.





ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ఆగం రాజు, ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేందర్ రావు, బొర్ర దేవి చందు, రవి కిరణ్, పైడి మాధవి, కో ఆప్షన్ సభ్యులు ఏనుగు అభిషేక్ రెడ్డి, సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, జశ్వంత్, బొబ్బ శీను, నాయకులు ఆనంద్ రెడ్డి, కుమార్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు విష్ణువర్ధన్, ఎస్.కె. ఖాన్, స్వామి, షేఖ్ సలీం, విద్యాసాగర్, సాంబశివరెడ్డి, వైయస్సార్, బిక్షపతి, దశరథ్, మహిళా నాయకురాలు స్వర్ణ, కృష్ణ మంజరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి మేకల తిరుపతి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 20:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అయిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మొదలైనవి అందుతాయని హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల తిరుపతి తెలియజేశారు .కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధికి మారు పేరుగా రేవంత్ రెడ్డి సర్కారు పని చేస్తుందని విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడి దొడ్డి రాజు రాజపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవుల సురేష్ ,ఇరెల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఫుట్ స్టైల్ ఫుట్ వేర్ షాపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 20:** ఉప్పల్ నియోజకవర్గ మీర్ పేట్ హెచ్ బి కాలని డివిజన్ హెచ్ బి కాలని మెయిన్ రోడ్డులో అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ దగ్గర నూతన ఫుట్ స్టైల్ ఫుట్ వేర్ షాపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, ఎస్ కార్పొరేటర్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు అనంతరం వారు యజమాని దినేష్ టక్ కు మంచి లాభాలతో వ్యాపారం సాగాలని భవిష్యత్తులో ఇంకా నూతన బ్రాంచీలు స్టార్ట్ చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం అధ్యక్షులు కైలాష్ శర్మ బీఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 20:** అంగన్ వాడి కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డ గూడూరు మండల పరిధిలోని ధర్మారం గ్రామం లో సోమవారం ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులు 12 లక్షల వ్యయంతో అంగన్ వాడి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. అంగన్ వాడి కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ మధురమ్మ , అడ్డ గూడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య యాదవ్, మోత్కూరు వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి, నిమ్మనగోని జోజి , బాలెంల సైదులు,కత్తుల రమేష్, లాదినేని పూర్ణ చందర్, కప్పల నరసింహ ముత్తయ్య నాగయ్య చంద్రయ్య కొమురయ్య యాదయ్య నాగయ్య వెంకన్న నరసింహారావు సైదులు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు



## మల్లాపూర్ డివిజన్ లో పర్యటించిన ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 20:** ఉప్పల్ నియోజకవర్గ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని ఎన్ ఎఫ్ సి కంపనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టి ఎస్ ఐఐసి కీ చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ను కలువగా ఆయన సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి పర్యటించాడు .ఈ సందర్భంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సంబంధిత అధికారుల తో మాట్లాడి స్థలం లో కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు,ఇక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే ప్రజా సౌకర్యార్థం ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంబిసి చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు , అంజి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు వనపర్తి ప్రతినిధి జనవరి 20:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం శంకరమ్మ పేట, ద్వారక నగర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. అంతకు ముందు,మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని,రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇందులో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్లకు,రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసినా , ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 26 రిపబ్లిక్ డే నుండి 12 వేలు రూపాయలు రైతు భరోసా వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకం ధ్వంసం చేశాడని మందుల శ్రీకాంత్ పై కేసు నమోదు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధర్మారం గ్రామానికి చెందిన మందుల శ్రీకాంత్ తండ్రి వెంకన్న తన మోటార్ సైకిల్ తో ఆదివారం రోజున శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని ధ్వంసం చేసిన విషయంలో మందుల శ్రీకాంత్ పై కేసు నమోదు చేయడం జరిగిందని అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు

# అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

...సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 20:** ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు మాత్రమే ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం సిపిఎం పార్టీ కార్యాలయంలో మొరిగాడి రమేష్ అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో వందలాది కుటుంబాలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నారని ఓకే ఇంటిలో రెండు లేదా మూడు కుటుంబాలు ఉండి అవస్థలు పడుతున్నారని ప్రభుత్వాలు పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు మొదటి విడతలో వెయ్యి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి సంక్షేమ పథకానికి అర్హత కోసం తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా ఉన్నందున గత 15 సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేశారని గత ప్రభుత్వాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా పాలన లో దరఖాస్తులు చేసుకోవడానికి రేషన్ కార్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అర్హులైన పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పట్టణ నాయకులు వడ్డే మాన్ బాలరాజు బొప్పిడి యాదగిరి కాసుల నరేష్ ఘనగాని మల్లేష్ గొడుగు దాస్ తదితరులు పాల్గొన్నారు.




## వార్డు సభల్లో రేషన్ కార్డులకై దరఖాస్తులు చేసుకోండి..

మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 20:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో నిర్వహించే వార్డు సభలను విజయవంతం చేయాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే వార్డు సభకు ప్రజలు హాజరై ఇందిరమ్మ ఇండ్లు కొత్తగా నమోదు, కొత్త రేషన్ కార్డు లేనివారు దరఖాస్తు చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తెలిపారు. కింద తెలిపిన విధంగా వార్డుల వారీగా సభలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఆయాజ్ తెలిపారు.



## ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 20:** ఉప్పల్ నియోజకవర్గం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నేషనల్ రోడ్ సేఫ్టీ నెల ట్రాఫిక్ అవేర్ నెస్ పార్ట్ ఆఫ్ చిల్డ్రన్ పార్క్ ని రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ గార్లతో కలిసి ప్రారంభించిన స్థానిక ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పక ట్రాఫిక్ రూల్స్ తెలుసుకొని పాటించాలని తద్వారా ప్రమాదాల నియంత్రణ జరుగుతుందని తెలియజేశారు అంతేకాకుండా నిదానమే ప్రధానం అనే ధోరణితో ప్రతి ఒక్కరు వాహనాన్ని నడపాలని ప్రమాదాలను నియంత్రించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని వారు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,డిపిఎస్ ఛైర్మెన్ మల్క కొమురయ్య , మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మెల్సీ వాణి దేవి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం డిప్యూటీ మేయర్ మూత శ్రీలత శోభన్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 20:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 1 వ డివిజన్ పరిధిలోని విద్యా జ్యోతి స్కూల్ ఆవరణలో "చెంగిచెర్ల గౌడ సంఘం" నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, బోడుప్పల్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త రవి గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,బోడుప్పల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ నాయకులు స్థానిక గౌడ సంఘం నాయకులతో కలసి చెంగిచెర్ల గౌడ సంఘం నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల గౌడ సంఘాల అధ్యక్షులు, చెంగిచెర్ల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంతిరి హరి శంకర్ రెడ్డి క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి మల్లారెడ్డి



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 20:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25 వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి లు అనంతరం అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి రఘు వర్ధన్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు 25 వ డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 న మంచిర్యాలలో పీఓడబ్ల్యూ విలీన సభ




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 20:** ఈ నెల 24 న మంచిర్యాల జిల్లా కేంద్రంలో తలపెట్టిన పీఓడబ్ల్యూ విలీన సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ సీత మహిళలను కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయ ఆవరణలో విలీన సభకు సంబంధించిన గోడ ప్రతులను సోమవారం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు కొంగరి ప్రమీల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ సీత పాల్గొని మాట్లాడుతూ మహిళల సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం లక్ష్యంగా అభ్యుదయ మహిళా సంఘం పీఓడబ్ల్యూ గా 1974లో స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాటి నుండి మహిళలపై హింసకు వేధింపులకు అశ్లీల అసభ్య సంస్కృతికి సాహిత్యానికి వరకట్న వేధింపులు హత్యలకు లైంగిక అత్యాచారాలకు వ్యతిరేకంగా పిఓడబ్ల్యు పోరాటాలు సాగిస్తున్నదని చెప్పారు. అధిక ధరలు అవినీతి నిరుద్యోగం తదితర విషయాలపై వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పిఓడబ్ల్యు పాలు పంచుకుంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు తమ్మడి మాధవి గడ్డం పద్మ బేజాడి వినోద కొమ్మిడి లత పాకాల సరిత తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం రాష్ట్ర 4వ, మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట జనవరి 20:** సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున మండల కేంద్రంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4 వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాల్లో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవల్సిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ భహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఏడవ గ్యారెంటీగా హామీ ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతరాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు .ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను,ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్,బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25 న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ ,వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్ శాఖ కార్యదర్శి చల్ల కుమార్, సుంకర కుమార్ , కేసారి రమేష్ , ఇరవేణి మహేందర్, పుట్టపాక రాజేందర్, ఎస్ శ్రీనివాస్, ఎడ్ల మహేందర్, జి కుమార్, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లండి

**– రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్**

**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 20:** కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మొదటగా రాచమల్ల సిద్దేశ్వర్ ను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతించి రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలోని శిల్పకళను సందర్శించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీటింగ్ లో రాచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శ్రీరంగాపురం రంగనాథ స్వామి ఆలయంలో నిర్వహించడం చాలా ఆనంద దాయకమని, రంగనాథ స్వామి ఆలయం రమణీయమైన శిల్పకళతో అద్భుతంగా ఉందని వారు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను స్థానిక



ఎన్నికలలో గెలిపించాలని,
కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి,మండల అధ్యక్షులు రాములు యాదవ్,పెబ్బేర్



టౌన్ అధ్యక్షుడు వెంకట్ రాములు,కొత్తకోట మండల అధ్యక్షుడు బీచుపల్లి, పానుగల్ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, శ్రీరంగాపురం టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, కంబాళాపురం మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి ,మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, సోషల్ మీడియా రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఓ కు వినతి పత్రం అందించిన

# మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 20 :** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఎం ఈ ఓ కు వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర పిలుపులో భాగంగా కార్మికులకు సరైన సమయంలో జీతాలు రాకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన బిల్లులు సరిగా ఇవ్వకపోవడంతో కార్మికులు అవస్థలు పడుతున్నా కూడా విద్యార్థులకు కోడిగుడ్లు వారానికి మూడుసార్లు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని మార్కెట్లో కోడిగుడ్డు ధర ఎనిమిది రూపాయలకు ఉండగా ప్రభుత్వం మాత్రం కోడిగుడ్డు ధర 5 రూపాయల చొప్పున ఇస్తుందని, అందువల్ల వంటి కార్మికులపై అదనంగా మూడు రూపాయల భారం పడుతుందని, అందుకే విద్యార్థులకు కోడిగుడ్లు వడ్డించ లేక పోతున్నామని, తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలోని మండలాల ఎం ఈ ఓ లకు మా సమస్యలు విన్నవించుకుంటున్నామని కార్మికులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టులో పెట్టిన విధంగా పదివేల గౌరవ వేతనం ప్రతి నెల 5 వ తేదీ లోపల బిల్లులు మరియు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు ప్రమాదాలు జరిగినచో బాధ్యత వహించి వైద్య సహాయం చేయడంతో పాటు కార్మికులకు ఇన్సూరెన్స్ చేయాలని ప్రభుత్వాన్ని తెలియజేస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు




## రాచర్ల బొప్పాపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఏకగ్రీవ ఎన్నిక



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 20:** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామం లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు గా మారు పాక హరీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మారు పాక ఆంజనేయులు, మారు పాక బాబు, మిడి దొడ్డి అనిల్, తెడ్డు నరేష్ లను ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శి గా జల్లి దేవయ్య, కార్యదర్శులు గా మారు పాక బాల పోచయ్య, మారు పాక నారాయణ, మారు పాక శ్రీను, మిడి దొడ్డి శ్రీను, మస్కూరి శేఖర్ లను సభ్యులు ఎన్నుకున్నారు. కమిటీ ప్రచార కార్యదర్శిగా మారుపాక సత్యం ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నిరుపేద కుటుంబాలకు బియ్యం అందజేత..





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 20:** సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రానికి చెందిన సుంకపాక అర్జవ్వ మరియు బక్కూరి బొర్రయ్య రెండు కుటుంబాలకు చెరి యాభై కిలోల సన్న బియ్యాన్ని అందజేశారు. వారి వెంట మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కూరి నరేష్,తేలు నరేష్, చెక్క పల్లి సంజీవ్, చెక్క పల్లి శంకర్,బొమ్మెన ప్రశాంత్, ఉత్కం శంకర్,పెద్దిరెడ్డి స్వామి,గడ్డం జలంధర్ రెడ్డి, కొత్త పెల్లి అజయ్,భూరం అరుణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాత ల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి

## సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 20** ఎల్లారెడ్డి పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఐదుగురు రైతులకు మంజూరైన దీర్ఘకాలిక రుణాలకు సంబందించిన 22 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. మండలంలోని నారాయణపూర్ బొప్పాపూర్ సింగారం గ్రామాలకు చెందిన పలువురు రైతులకు అట్టి చెక్కులను కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడం కొరకు దీర్ఘకాలిక రుణాలు పెద్ద ఎత్తున ఎల్లారెడ్డి పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంపిణి చేశామన్నారు. రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలంటే వ్యవసాయం తో పాటు వ్యవసాయ అనుబంధ రుణాలు డైరీ ,గొర్రెలు ,పట్టు పురుగులు, కోళ్ళ పెంపకం,బోరు మోటార్, పైప్ లైన్, ల్యాండ్ డేవలప్ మెంట్ కర్షక మిత్ర, ట్రాక్టర్, హార్వేస్టర్ లకు సహకార సంఘాలకు ఇచ్చే దీర్ఘకాలిక రుణాలను రైతులు పొంది అట్టి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు కోనేటి ఎల్లయ్య, నెవూరి వెంకట నరసింహారెడ్డి, కస్తూరి రామచంద్ర రెడ్డి, ల్యాగల సతీష్, గోగురి ప్రభాకర్ రెడ్డి, గంద్ర ప్రభాకర్ రావు, కనకట్ల సుధాకర్, రైతులు, సంఘం సెక్రటరీ కిషోర్ కుమార్ సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ దాస్ పేట పాఠశాల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 20:** ఎల్లారెడ్డి పేట మండలంలోని కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాలలో పాఠశాల క్యాలండర్ ను మండల విద్యాధికారి జి. కృష్ణ హరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంతో పాటు, కార్పొరేట్ పాఠశాలల కు ధీటుగా ఉచితంగా వినూత్న కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భట్టారి సంపత్ కుమార్, స్థానిక నాయకులు ఒగ్గు బాలరాజ్ యాదవ్, ఉపాధ్యాయులు నరేష్ రజిత,ప్రశాంత్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పోలీసుల ర్యాలీ






**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 20:** రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో సిఐ శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్ ల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రతి వాహన దారుడు రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్ లు మాట్లాడుతూ ద్విచక్రవాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లు,ఇన్స్యూరెన్స్ ,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ట్రిపుల్ డ్రైవింగ్, అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని పోలీస్ అధికారులు కోరారు.

## ది ఆదర్శ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్

# ఆధ్వర్యంలో విద్యార్థులకు కిడ్డి బ్యాంకు అవగాహన కార్యక్రమం







**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము హైదరాబాదు జనవరి 20:** సికింద్రాబాద్ (బోయినపల్లి ) ది ఆదర్శ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ బోయినపల్లి శాఖ ఆధ్వర్యంలో సెయింట్ పీటర్స్ హైస్కూల్ విద్యార్థులకు కిడ్డి బ్యాంకు ద్వారా దాని యొక్క ప్రాముఖ్యత గురించి తెలియ జేయు ఉద్దేశ్యంతో సదరు బ్యాంకు శాఖ నుండి మేనేజర్ కె.బ్రహ్మానందం, సహాయ మేనేజర్ పి. వెంకటేశం సందర్శించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇప్పటి నుంచే క్యాష్ మేనేజ్మెంట్ విధానం అలవర్చుకోవాలని అందులో భాగంగానే విద్యార్థులకు వారి బంధువులు, మిత్రులు పండుగకు, ఫంక్షన్స్ లకు ఇచ్చే డబ్బును వృధాగా ఖర్చు చేయకుండా బ్యాంకు లో దాచుకోవాలని, అది పెద్ద మొత్తంలో ఏర్పడి భవిష్యత్తులో తదుపరి విద్యా ఖర్చులకు ఉపయోగపడుతుందని మరియు క్యాష్ ను ఎలా ఖర్చు పెట్టాలి అనే అవగాహన చిన్ననాటి నుండే ఏర్పడుతుందని దాని వలన భవిష్యత్ జీవితము బంగారు బాట అవుతుందని తెలియజేశారు స్కూల్ ప్రిన్సిపాల్ బి.యన్. రెడ్డి మాట్లాడుతూ కిడ్డి సేవింగ్ బ్యాంకు విధి, విధానములు దాని యొక్క ప్రాముఖ్యతను చాల వివరంగా విద్యార్థులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమములో స్కూల్ టీచర్స్, ఆఫీస్ సిబ్బందితో పాటు 400 మంది విద్యార్థులు పాల్గొని అనూహ్యామైన మంచి స్పందన కనబరిచారు. ఇలా ఆదర్శ్ బ్యాంక్ ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరికీ భవిష్యత్ మార్గాన్ని సూచిస్తూ ముందుకు వెళ్ళడానికి ఎల్లవేళలా కృషి చేసే బ్యాంక్ అని పలువురు ప్రశంసించారు.

## మేడిపల్లి ఎంఈఓ కు వినతి పత్రం

# అందజేసిన మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండల ప్రతినిధి జనవరి 20** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈ ఓ కు వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర పిలుపులో భాగంగా కార్మికులకు సరైన సమయంలో జీతాలు రాకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన బిల్లులు సరిగా ఇవ్వకపోవడంతో కార్మికులు అవస్థలు పడుతున్నా కూడా విద్యార్థులకు కోడిగుడ్లు వారానికి మూడుసార్లు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని మార్కెట్లో కోడిగుడ్డు ధర ఎనిమిది రూపాయలకు ఉండగా ప్రభుత్వం మాత్రం కోడిగుడ్డు ధర 5 రూపాయల చొప్పున ఇస్తుందని, అందువల్ల వంట కార్మికులపై అదనంగా మూడు రూపాయల భారం పడుతుందని, అందుకే విద్యార్థులకు కోడిగుడ్లు వడ్డించ లేక పోతున్నామని, రాష్ట్ర ప్రభుత్వమే కోడి గుడ్లు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలోని మండలాల ఎం ఈ ఓ లకు మా సమస్యలు విన్నవించుకుంటున్నామని కార్మికులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టులో పెట్టిన విధంగా పదివేల గౌరవ వేతనం ప్రతి నెల 5 వ తేదీ లోపల బిల్లులు మరియు వేతనాలు సక్రమంగా ఇవ్వాలని ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు లేనందున రెండు కూరలు వడ్డించలేమని ప్రతి విద్యార్థికి 25 రూపాయల మెనూ చార్జీలు చెల్లించాలని,గత 9 నెలలుగా 9,10, తరగతులకు అందిస్తున్న కోడి గ్రుడ్లు బిల్లులు చెల్లించాలని వంట కార్మికులకు ప్రమాదాలు జరిగినచో బాధ్యత వహించి వైద్య సహాయం చేయడంతో పాటు కార్మికులకు ఇన్సూరెన్స్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మేడిపల్లి భీమారం రెండు మండలాల పరిధిలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మేడిపల్లి మండలం ఎంఈఓ కు వినతిపత్రం అందజేశారు

వినతి పత్రం అందజేసిన వారిలో ఎం హన్మంతు కోయిల్ కర్ అంకుష్ రాజయ్య లక్ష్మి జగన్ లక్ష్మీ లక్ష్మీరాజం లావణ్య గంగు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయ కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 20:** మల్లాపూర్ మండలంలోని రాఘవ పేట, సిరిపూర్, కుస్థాపూర్, గొర్రె పల్లి, మల్లాపూర్ గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ కలిసి పరామర్శించారు. వారితో పాటు ప్రమాదవశాత్తు గాయపడిన పలు కుటుంబాల సభ్యులను కలిసి నాణ్యమైన వైద్యం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ నాగేష్ , ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడి బయటి విద్యార్థిని పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయ బృందం



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 20:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో బడి బయటి విద్యార్థిని గత కరోనా మహమ్మారి నుండి పాఠశాలకు దూరంగా ఉంటున్న లోకేశ్వరిని గుర్తించిన సిఆర్పి శ్రీలత ఈ విషయాన్ని మండల విద్యాధికారి హనుమంతు దృష్టికి తీసుకుపోగా,ఆయన సమక్షంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతిలో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు వసంతపురం రాజు, అంగన్వాడీ టీచర్ ఖైసర్ బేగం పాల్గొన్నారు

## కలమే నా ఆయుధం క్యాలెండర్ ను ఆవిష్కరించిన హుజురాబాద్ ఎసిపి జి శ్రీనివాస్




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 20** :నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక కలమే నా ఆయుధమని హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జి అన్నారు. కలమే నా ఆయుధం పత్రిక ఎడిటర్ టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. కలమే నా ఆయుధం పత్రిక ఎడిటర్, నిర్వాహకులకు, అభిమానులకు పాఠకులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పత్రిక నూతన ఒరవడి తో ముందుకు పోవాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజల సమస్యలను నిర్భయంగా రాసే పత్రిక కలమే నా ఆయుధం కావాలని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ఏబూసి శ్రీనివాస్, జర్నలిస్టులు పాంతటి రవీందర్ రంజిత్ గౌడ్, ఎండి రషీద్ దేవుని శ్రీనివాస్ ,పత్రిక నిర్వాహకులు ముద్రణ నవీన్ కుమార్, రాజేష్, మల్లికార్జున్, సదానందం తోపాటు తదితరులు ఉన్నారు.

## సిఐ రవి- ప్రణతి గార్ల కుమార్తె ను ఆశీర్వదించిన మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 20:** నాగోల్ లోని పిఎం ఆర్ కన్వెన్షన్ లో చర్లపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవి- ప్రణతి దంపతుల కుమార్తె సారీ ఫంక్షన్ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు బంధు మిత్రులు పాల్గొన్నారు

## ధృవ నక్షత్రం కథకు సూర్య నో చెప్పడం తట్టుకోలేకపోయా: గౌతమ్ మీనన్



కోలీవుడ్‌లో యాక్టర్, దర్శకుడిగా విజయవంతంగా ప్రయాణాన్ని సాగిస్తున్న సెలబ్రిటీల జాబితాలో టాప్‌లో ఉంటాడు గౌతమ్ మీనన్ ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలతోపాటు సూపర్ క్రేజ్ ఉంటుంది. గౌతమ్ మీనన్ చాలా కాలం క్రితం విక్రమ్ హీరోగా ధృవ నక్షత్రం సినిమాను ప్రకటించాడని తెలిసిందే. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోంది. అయితే ఓ చిట్‌చాట్‌లో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు గౌతమ్ మీనన్. ఈ మూవీ కథను మొదట వేరే హీరోలకు చెప్తే.. పలు కారణాల వల్ల వాళ్లు సినిమాను తిరస్కరించారన్నాడు గౌతమ్ మీనన్. ఆ హీరోల అభిప్రాయాన్ని అర్థం చేసుకోవడం వల్ల సినిమాను రిజెక్ట్ చేసినందుకు నేనేమీ బాధపడలేదన్నాడు. కానీ ఈ కథకు సూర్య నో చెప్పడాన్ని మాత్రం తట్టుకోలేకపోయాయని.. అది నన్నెంతో బాధించింది. నేను ధృవ నక్షత్రం రిలీజ్ చేయాలని చాలా ప్రయత్నిస్తున్నా. తప్పకుండా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. చాలా ఏండ్ల క్రితం తెరకెక్కించినప్పటికీ ప్రేక్షకులు బోర్‌గా ఫీల్ కారు. నేటితరం ప్రేక్షకులకు ఈ మూవీ తప్పకుండా నచ్చుతుందని ధీమా వ్యక్తం చేశాడు. ఇంకేంటి మరి చాలా కాలంగా విడుదలకు నోచుకోని ఈ మూవీ త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతుందన్న మాట.



# చుట్టు తెగిపడిన తలలు, మొండాలు

### ఆసక్తి రేకెత్తిస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్ భైరవం టీజర్

బెల్లంకొండ శ్రీనివాస్ నారా రోహిత్ మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం భైరవం ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే విడుదల చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్ విడుదల చేశారు మేకర్స్. భైరవం టీజర్‌ను విడుదల చేశారు. రాత్రి నాకొక కల వచ్చింది. చుట్టు తెగిపడిన తలలు, మొండాలు.. అంటూ సాగే సంభాషణలతో మొదలైంది టీజర్. దూరంగా మృత్యువు తెలియని జయించిన కృష్ణుడిలా శంఖం పూరించుకుని వెళ్లిపోతున్న శ్రీను.. ఈ ఊరిని కాపాడటానికి వారాహి అమ్మవారు.. ఆ అమ్మగుడిని కాపాడటానికి నానమ్మ ఉండగా నాకేమవుతుందమ్మా అంటున్నాడు నారా రోహిత్. అమ్మవారి గుడిని కాపాడే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్‌తో హింట్ ఇస్తున్నాడు డైరెక్టర్. ఇక శ్రీనుగాడి కోసం నా ప్రాణాలిస్తా.. వాడి జోలికెవడైనా వస్తే కొడకా ప్రాణాలు తీస్తానంటున్నా మనోజ్. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు. మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు టీజర్ క్లారిటీ ఇచ్చేసింది. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.



# ట్విస్ట్‌తో మోహన్ లాల్ బరోజ్ ఓటీటీ ప్రీమియర్ డేట్ టాక్.. ప్లాట్‌ఫాం ఇదే

మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఈ స్టార్ యాక్టర్ స్వీయదర్శకత్వంలో నటించిన మలయాళ ఫాంటసీ సినిమా బరోజ్ క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై.. మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. ఇక ఈ చిత్రం ఓటీటీలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. బరోజ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ప్రీమియర్ కానుంది. బరోజ్ జనవరి 22 నుంచి మలయాళం, తెలుగు, తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో అందుబాటులో ఉండనుందని డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ప్రకటించింది. అయితే ట్విస్ట్‌తో బరోజ్ ప్రీమియర్ కానుంది. హిందీ వెర్షన్‌ను మాత్రం తర్వాత విడుదల చేయనున్నట్టు తెలిపింది. బరోజ్ థియేటర్లలో త్రీడీ వెర్షన్‌లో విడుదల కాగా.. ఓటీటీలో 2డీ వెర్షన్ అందుబాటులో ఉండనుంది.

బరోజ్: గార్డియన్ ఆఫ్ డిగామాస్ ట్రెజర్ నవల ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీకి జిజో పున్నూస్ కథ, స్క్రీన్ ప్లే సమకూర్చాడు. ఈ చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోనీ పెరంబవూరు తెరకెక్కించారు. ఆ డిగామా బంగ్లాలోపల ఎవరికీ కనిపించని భూతం ఉందంటూ ఓ చిన్నారి వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్‌లో వందల సంవత్సరాలుగా నిధులు కాపాడుకుంటూ వస్తోన్న భూతం. మిగితా వారి కోసం కార్చే కన్నీరు కంటే మహత్తరమైన నిధి ఈ లోకంలో మరేది లేదంటూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేశాడు మోహన్ లాల్. మరి బరోజ్‌కు ఓటీటీలో ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.



# నన్ను నేను చూసుకొని ఏడ్చేశా..

### సత్య సినిమాపై రాంగోపాల్ వర్మ ఎమోషనల్

ఎప్పుడూ ఏదో ఒక హాట్ టాపిక్‌తో వార్తల్లో నిలుస్తుంటాడు రాంగోపాల్ వర్మ అయితే ఈ డైరెక్టర్ ఎమోషనల్ అయిన సందర్భాన్ని మాత్రం చాలా అరుదుగా చూస్తుంటాం. తాజాగా వర్మ డైరెక్ట్ చేసిన సత్య రీరిలీజ్ అయిన క్షణాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యాడు. రాంగోపాల్ వర్మ కాంపౌండ్ నుంచి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సినిమాల్లో ఒకటి సత్య జేడీ చక్రవర్తి, మనోజ్ బాజ్‌పేయి, ఊర్మిత మటోండ్కర్ లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం జనవరి 17న గ్రాండ్ రీరిలీజైంది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా రెండు రోజుల క్రితం సత్య సినిమా చూశా. 27 ఏండ్ల తర్వాత ఈ సినిమా చూస్తుంటూ కన్నీళ్లు ఆగలేవు. నా కన్నీళ్లు ఎవరైనా చూస్తారేమో అని కూడా పట్టించుకోకుండా ఏడ్చేశాను. సినిమా చూసి ఎమోషనల్ అవ్వలేదు. సత్య సినిమా తర్వాత నా ప్రయాణాన్ని గుర్తు చేసుకుని ఎమోషనల్ అయ్యానని ట్వీట్ చేశాడు వర్మ. ఒక సినిమా తీయడమంటే బిడ్డకు జన్మనివ్వడం లాంటిదే. సినిమాను ముక్కలు ముక్కలుగా షూట్ చేస్తుంటాం. కాబట్టి ఫైనల్ అవుట్‌పుట్ ఎలా వస్తుందనేది తెలియదు. షూటింగ్ అయిపోయిన తర్వాత సినిమా చూసిన వాళ్లు దాన్ని హిట్టనో లేదా ఫట్టనో చెప్తుంటారు. కానీ నేను మాత్రం నేను సృష్టించిన సినిమా అందాన్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తా. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన సత్యను లక్ష్యం లేని నా జర్నీలో ఒక అడుగుగా మాత్రమే భావించా. రెండు రోజుల వరకు కూడా అదే అభిప్రాయంతో ఉన్నా . నేను సినిమాలోని విషాదం చూసి చలించి పోలేదు. సినిమాలో నన్ను నేను చూసుకొని ఏడ్చేశానంటూ సుదీర్ఘ సందేశాన్ని ఎక్స్‌లో పోస్ట్ చేశాడు.



## మరో భాషలో నాగచైతన్య-సాయిపల్లవి తండేల్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య-సాయిపల్లవి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇప్పటికే లవ్ స్టోరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ స్టార్ యాక్టర్లు ప్రస్తుతం తండేల్ లో నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం చందూ మొండేటి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అయితే తాజాగా మరో క్రేజీ నిర్ణయాన్ని తీసుకున్నారన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తండేల్ మలయాళం వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుండగా.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. సాయిపల్లవికి మలయాళంలో సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఒకవేళ ఇదే నిజమైతే తండేల్ సినిమాకు మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. తండేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com